



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

బుధవారం 26 నవంబర్ 2025


# మహిళలను చైతన్యం చేస్తేనే సమాజంలో మార్పు

## ఆందోల్‌లో వడ్డీ లేని రుణాల పంపిణీ

**పుల్కల్ మేజర్ న్యూస్**

చౌటాకూర్ మండల పరిధిలోని తార్దన్ పల్లి చౌరస్తా లోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆందోల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలను మంగళవారం పంపిణీ చేశారు. మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై చెక్కులను అందజేశారు. మహిళలను చైతన్యం చేస్తేనే సమాజంలో నిజమైన మార్పు వస్తుంది. మహిళా సాధికారతే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ...అందోల్ నియోజకవర్గంలోని 4039 మహిళా సంఘాలకు రూ.4.52 కోట్లు,



జిల్లాలో 15909 సంఘాలకు మొత్తం రూ.18.25 కోట్లు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాలు ఆర్థిక అభివృద్ధికి మార్గదర్శకాలు అవుతున్నాయన్నారు .పావలా వడ్డీ రుణాలను ప్రవేశపెట్టిన ఘనత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డిదే. 1994లోనే మహిళా సంఘాలను బలోపేతం చేసిన ప్రభుత్వ నాయకత్వం ఆయనదే. కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం కూడా సంఘాలకు మద్దతు ఇచ్చింది. అయితే గత పది సంవత్సరాలుగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల గురించిన మాటే లేకుండా పోయింది. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను తిరిగి ఆర్థికంగా బలపరుస్తోంది అని మంత్రి దామోదర్ విమర్శించారు.అభయహస్తం, ఆమ్ ఆద్మీ బీమా, గృహ జ్యోతి, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు క్యాంటీన్లు పెట్రోల్ పంపుల కేటాయింపు, సన్న బియ్యం, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గ్రూపులకు భాగస్వామ్యం ప్రజా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలని ఆయన గుర్తుచేశారు.ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు ఇందిరమ్మను అత్యధిక మెజార్టీతో ఎన్నుకున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇందిరమ్మ ఉక్కు మహిళ. బ్యాంకులను జాతీయీకరించిన

మిగతా 2 లో..

## వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న దుబ్బాక శాసనసభ్యులు

**దుబ్బాక మేజర్ న్యూస్....**

మహిళా సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగానిలదొక్కుకుంటున్నారని కుటుంబాలకు తమ వంతుగా అండగా ఉంటున్నారని అలాంటి వారికి ప్రభుత్వం నుంచి మరింత సహాయ సహకారాలు అందించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు.ఈ

మిగతా 10 లో..

# వడ్డీ లేని రుణాలను పంపిణీ

**మహిళల వ్యాపార విస్తరణకు పునాది ఎస్, హెచ్,జి గ్రూపులకు భారీ రుణాల మంజూరు.**

**మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబాటు**

**వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్, టీజీఐసిసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

సంగారెడ్డి పట్టణంలోని పాత జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన ఎస్, హెచ్,జి



గ్రూపులకు రూ: 314.31 కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాలు పండగ వాతావరణంలో విజయవంతమయ్యాయని, మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు.ఎస్, హెచ్,జి గ్రూపుల మహిళలు ఇందిరమ్మ చీరల పంపిణీలో కీలక పాత్ర పోషించారని తెలిపారు .గతంలో జిల్లాలో 150కి పైగా కొత్త ఎంటర్ప్రైజ్‌లు స్థాపించబడినట్లు తెలిపారు. సంగారెడ్డిలో పరిశ్రమలు, వ్యవసాయం, హార్టికల్చర్ రంగాల్లో ఉన్న అవకాశాలను సమిష్టి తత్వంతో వినియోగించుకోవాలని సూచించారు.ప్రభుత్వ పథకాలపై ప్రతి మహిళా సభ్యురాలికి అవగాహన అవసరమని, అర్హులు వాటిని సద్వినియోగం చేసుకుంటే కుటుంబ ఆర్థిక స్థితిగతులు మాత్రమే కాకుండా సామాజిక ప్రగతి కూడా సాధ్యమవుతుందన్నారు. మహిళల కోసం సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అద్దె బస్సులు,

మిగతా 2 లో..

# రాహుల్, రేవంత్ చెప్పినా పోటీ చేయను

## జగ్గారెడ్డి హాట్ కామెంట్స్



**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేయనని, తన భార్య నిర్మలనే ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దింపుతున్నట్లు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రకటించారు. రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి ఒప్పించినా నిర్ణయం మార్చబోనని స్పష్టం చేశారు.సంగారెడ్డిలో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీతో ఉన్నవారినే సర్పంచ్ అభ్యర్థులుగా నిలబెట్టాలని సూచించారు. ఇతర పార్టీల్లో గెలిచి వచ్చే వారిని కాంగ్రెస్‌లో చేర్చబోమని హెచ్చరించారు. కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థుల ఓటమికి కారణమయ్యే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని తెలిపారు.జగ్గారెడ్డి వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.


# గీతంలో మోహినియాట్టం పుస్తక పరిచయం

**పటాన్ చెరు మేజర్ న్యూస్.**

**ప్రపంచ నలుమూలల నుంచి వర్చువల్ గా పాల్గొన్న 50 మంది అధ్యాపకులు, పరిశోధకులు**

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) మంగళవారం 'మోహినియాట్టం: ఎ రీడర్, 1&2 ప్రతులను' పరిచయం చేయడానికి వర్చువల్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రపంచ నలుమూలల ఉన్న ప్రఖ్యాత ప్రొఫెసర్లు, పరిశోధకులు దాదాపు 50 మంది ఇందులో పాల్గొన్నారు. జీఎస్ హెచ్ఎస్ లోని లలిత, ప్రదర్శన కళల విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మైథిలి మరాట్, ఐఐటీ భువనేశ్వర్ లోని మానవతావాద అధ్యయన విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కావ్య కృష్ణ ఈ పుస్తకానికి

మిగతా 2 లో..



# మహిళలను చైతన్యం చేస్తేనే సమాజంలో మార్పు




(మొదటి పేజీ తరువాయి..)

ఘనత ఆమెదే. భూమిలేని పేదలకు భూములు కేటాయించి వారి జీవితాల్లో వెలుగులు నింపింది కూడా ఇందిరమ్మే అని మంత్రి తెలిపారు.సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్‌గా అభివృద్ధి చేస్తుండటం, సుల్తాన్‌పూర్‌లో జేఎన్టీయూ, నర్సింగ్, పాలిటెక్నిక్, మోడల్ కాలేజీల ఏర్పాటు, గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ ఆస్పత్రుల అప్‌గ్రేడేషన్ ప్రాధాన్యతతో కొనసాగుతున్నాయని వివరించారు.మహిళలు బాధ్యత, నిబద్ధత, కుటుంబాలను నిలబెట్టే శక్తి కలిగినవారు. ఆలోచన శక్తి, తరక శక్తి మహిళల్లో అపారంగా ఉంది. వారిని విద్యావంతులు చేసి, నైపుణ్యాలను పెంపొందిస్తే సమాజ అభివృద్ధి వేగంగా జరుగుతుంది. ప్రపంచంలో ఏ దేశమైనా మహిళా సాధికారత ఉన్నప్పుడే అభివృద్ధి చెందుతుంది అని మంత్రి పేర్కొన్నారు.మండల సమాఖ్యలు, జిల్లా సమాఖ్యలు జాతీయ రహదారుల వెంట ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి దరఖాస్తు చేయాలని సూచిస్తూ, ఆ భూములపై మహిళా సంఘాలు వ్యాపారాలు చేపట్టేందుకు లోన్లు, అవకాశాలు అందిస్తామని అన్నారు. మహిళలు కొత్త వ్యాపార



ప్రణాళికలు రూపొందించి మరిన్ని రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మూడు విడతల్లో రూ.50 కోట్లు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేయనుంది. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం మా ప్రభుత్వ ధ్యేయం అని మంత్రి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మాధురి, ఆర్డీఓ పాండు, వెలుగు పీడీ జ్యోతి, తహసిల్దార్ కిష్టయ్య, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, స్వయం సహాయక మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# వడ్డీ లేని రుణాలను పంపిణీ



(మొదటి పేజీ తరువాయి..)

ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, యూనిఫాం స్టిచింగ్ యూనిట్లు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం మంజూరు చేస్తోందని గుర్తుచేశారు.ఈ సందర్భంగా టీజీఐసిసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ.ప్రభుత్వం మహిళల సంక్షేమం, అభివృద్ధి కొరకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి నినాదంతో వ్యాపార రంగంలో మహిళలను ప్రోత్సహిస్తూ వ్యాపారాల నిర్వహణకు అవసరమైన ఆర్థిక తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు.మహిళలు ఆర్థికంగా, ఆరోగ్యంగా ఉండాలని, ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు .ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో మహిళ ఆర్థిక ప్రగతిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను అందిస్తుందని తెలిపారు. మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా కోళ్ళ పెంపకం, డైరీ ఫార్మ్, క్యాంటీన్ ఇతర వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్వయం సహాయక సంఘాలను భాగస్వామ్యం చేయడం జరిగిందని, మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.మహిళలు వ్యాపారరంగంలో రాణించేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టిందని, వడ్డీ లేని రుణాలు అందించడం ద్వారా మహిళలను ఆర్థికంగా బలపర్చే దిశగా చర్యలు తీసుకుంటోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఓ జ్యోతి, అదనపు డిఆర్డిఓ సూర్యారావు , ఆత్మ కమిటీ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు,మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి, స్వయం సహాయక సంఘాల సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.




# గీతంలో మోహినియాట్టం పుస్తక పరిచయం

(మొదటి పేజీ తరువాయి..)

సంపాదకీయం వహించారు. ముందుగా, జీఎస్ హెచ్‌ఎస్ డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ తరు, నృత్య పరిశోధన యొక్క పరిధిని సాంకేతికత, సౌందర్యశాస్త్రం దాటి విస్తృతం చేయవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. జాతీయవాదం, వలసవాదానంతర, ఇతర సామాజిక-రాజకీయ చట్రాలతో దానిని అన్వేషించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా పది మంది ప్రముఖ ప్యానలిస్టులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. నృత్య పరిశోధనకు అభివృద్ధి చెందుతున్న విధానాల గురించి, సమకాలీన అజెండాల ద్వారా గతం యొక్క దృక్పథాలు ఎలా రూపొందించబడుతున్నాయో కొలంబియా విశ్వవిద్యాలయంలోని బర్నార్డ్ కళాశాల ప్రొఫెసర్ ఉత్తర ఆశా వివరించారు. మోహినియాట్టంలో తన పరిశోధన ఆధారిత దేశీ కచేరీ నుంచి అంతర్దృష్టులను సీనియర్ గురు నిర్మలా పనిక్కర్ పంచుకున్నారు. మోహినియాట్టం సంగీత సంప్రదాయాల అన్వేషణను కళాకారిణి-పండితురాలు డాక్టర్ దీప్తి ఓంచేరి వివరించారు. తన అమ్మమ్మ వారసత్వాన్ని, ప్రపంచవ్యాప్తంగా నృత్య రూపాన్ని విస్తరించడానికి చేసిన ప్రయత్నాలను మూడవ తరం కళాకారాణి స్మిత రాజన్ విశదీకరించారు. కేరళ నుంచి కోల్ కతా వరకు మోహినియాట్టం ప్రయాణం, దాని సాంస్కృతిక పెరుగుదల గురించి ఫుల్ బ్రైట్ స్కాలర్ డాక్టర్ ప్రియదర్శిని ఘోష్ చర్చించారు. ఇతర వక్తలలో డాక్టర్ అనిషా రాజేష్ (హ్యూస్టన్), డాక్టర్ శ్వేత మంగళత్ (కేంబ్రిడ్జ యూనివర్సిటీ ప్రెస్, యూకే), డాక్టర్ కె.అమిత్ (కేరళ కౌన్సిల్ ఫర్ హిస్టారికల్ రీసెర్చ్), డాక్టర్ అశ్వతి రాజన్ (రాజగిరి కళాశాల) తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమ నిర్వహణపై పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమం అంతర్దృష్టితో కూడిన స్ఫూర్తిదాయకమైనదిగా మమతా వి. కుమార్ అభివర్ణించారు. మోహినియాట్టం యొక్క విస్తృతమైన, సమగ్ర అవగాహనను ఈ కార్యక్రమం ప్రదర్శించిందని మాళవిక అజికుమార్ ప్రశంసించారు. సవరించిన సంపుటాలు భారతీయ నృత్య పరిశోధనలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తాయి. ఇది మోహినియాట్టంపై తొలిసారిగా సమగ్ర అవగాహనను కల్పిస్తోంది. ముఖచిత్రాన్ని బాల కళాకారిణి అవంతిక అనూప్ రూపొందించగా, అవి ఒక ప్రత్యేకమైన, వ్యక్తిగత స్పర్శను ఈ ప్రచురణలకు జోడించాయి.

# సుపరిపాలన లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు..



## పటాన్చెరు ఎమ్మెల్యే

**పటాన్ చెరు మేజర్ న్యూస్**

పటాన్ చెరు నియోజకవర్గంలో సుపరిపాలన లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో 23 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత మురుగునీటి కాలువలు, అంతర్గత రహదారుల మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పటాన్చెరు మండలం క్యాసారం గ్రామంలో 50 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కిర్బీ పరిశ్రమ నుండి త్యాసారం మీదుగా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ వరకు వెళ్లే రహదారిలో రెండు కోట్ల 75 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జిని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే జి ఎం ఆర్ మాట్లాడుతూ.. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తూ నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. నూతనంగా ఏర్పడిన ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని కాలనీలతో పాటు విలీన గ్రామాలలో శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పటాన్చెరు ఎంపీడీవో యాదగిరి, ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్, పంచాయతీరాజ్ విభాగం డిఈ సురేష్, మాజీ సర్పంచులు వెంకట్ రెడ్డి, గడ్డం శ్రీశైలం, మల్లారెడ్డి, సీనియర్ నాయకులు దశరథరెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రభాకర్, రమేష్, పాల్గొన్నారు.



# ఇందిరమ్మ చీరలు పంపిణీ

**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని సిరూర్ గ్రామంలో మంగళవారం నాడు గ్రామ మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగింది ,అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డులో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు ఇవ్వాలన్నదే సర్కారు లక్ష్యం అని తెలిపారు ఆ దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మహిళలు ఎంతగానో చైతన్యవంతులు అవుతున్నారని అని అన్నారు. ఈయొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ యూత్ అధ్యక్షులు బాసిత్ పటేల్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖాజా పటేల్,రాయికోడ్ మునిపల్లి ఆత్మ కమిటీ డైరెక్టర్ దూదేకుల ఖదీర్, హాజి పటేల్,పాండు,సందిప్ ,సీసీ శివ్వయ్య మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ సమస్యలపై అధికారుల పట్టణ బాట కార్యక్రమం

**జిన్నారం మేజర్**



బొల్లారం మున్సిపల్ పరిధిలో మేడ్చల్ జోన్ విద్యుత్ శాఖ సిఈ కామేష్ ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ అధికారులు సిబ్బంది సోమవారం పట్టణ బాట కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీలలో పర్యటించి వినియోగదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సరఫరా ఎలా జరుగుతుందో అనే విషయాలను స్థానికులతో మాట్లాడారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ఈ కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తినట్లయితే సిబ్బందికి వెంటనే సమాచారం అందించాలని సూచించారు. రోడ్డు పక్కన చెట్ల కొమ్మలు, విద్యుత్ తీగల కు అవరోధంగా మారితే తొలగించే చర్యలను కూడా చేపడుతున్నట్లు తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి సిబ్బంది సహకరిస్తారన్నారు. కార్యక్రమంలో పటాన్చెరువు డి ఈ భాస్కర్,బొల్లారం ఏడి మాధవరావు, ఏఈ రామకృష్ణారెడ్డి, విద్యుత్ సిబ్బంది వినియోగదారులు పాల్గొన్నారు.

# ప్రతి పంచాయతీలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యం

## టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**కొండాపూర్ మేజర్ న్యూస్**

నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం సంగారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శక్తిని మరింత బలపర్చడానికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం మంగళవారం మల్కాపూర్ శివారులోని ఫంక్షన్‌హాల్‌లో జరిగింది. కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన జగ్గారెడ్డి "స్థానిక సంస్థల పంచాయతీ ఎన్నికల్లో నియోజకవర్గంలోని ప్రతి గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం మా సంకల్పం" అని స్పష్టం చేశారు. పార్టీ ఆధ్వర్యంలో, గ్రామస్థాయిలో సమన్వయంతో, నాయకులు కార్యకర్తలు కలిసి చర్చించుకుని పార్టీ సూచించిన అభ్యర్థులను నిలబెట్టి ఘనవిజయం సాధించాలని సూచించారు.



### పార్టీ బలపర్చడంపై కీలక సూచనలు

జగ్గారెడ్డి మాట్లాడుతూ పార్టీ శక్తి గ్రామస్థాయిలోనే ఉంటుంది, అందుకే ప్రతి ఇంటికీ చేరి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలి. అభ్యర్థుల ఎంపికలో ఒక్క వ్యక్తి నిర్ణయం కాదుబీ గ్రామ టీమ్ నిర్ణయం ఆధారంగా ఎంపిక చేయాలి అభ్యర్థినీ, అందరూ కలిసి గెలిపించాలి "ప్రతి పంచాయతీ, ప్రతి వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించాలి సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి ప్రభుత్వం అందిస్తున్న పథకాల వివరాలను ప్రజలకు చేరవేయడం పార్టీ ప్రతి కార్యకర్త ధ్యేయంగా పనిచేయాలని అందరూ కలిసికట్టుగా పనిచేస్తే విజయం ఖాయం అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# జిహెచ్ఎంసి లోకి బొల్లారం మున్సిపాలిటీ!

**జిన్నారం మేజర్ న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్డు లోని మున్సిపాలిటీలను జిహెచ్ఎంసి లో విలీనం చేస్తూ మంత్రివర్గ సమావేశంలో ఆమోదించడం జరిగింది. ఈ మేరకు ఔటర్ రింగ్ రోడ్డు లోని బొల్లారం మున్సిపాలిటీ త్వరలో జిహెచ్ఎంసిలో విలీనం కాను ఉందని సర్వత్ర చర్చలు మొదలయ్యాయి. అభివృద్ధి ప్రధాన ఎజెండాగా రాష్ట్ర మంత్రివర్గం ఈ మేరకు నిర్ణయం తీసుకోవడం పై పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. త్వరలో దీనిపై ఆర్డినెన్స్ రానుంది. మున్సిపాలిటీలో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా, పౌర సేవలు అందించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఈ మేరకు వెల్లినం చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇక బొల్లారం మున్సిపాలిటీ జిహెచ్ఎంసి లో విలీనం కానుంది బొల్లారం మున్సిపాలిటీ స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం కట్టుబాటు వడ్డీ లేని రుణాలు పంపిణీ

## గ్రంధాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య



**రాయికోడ్,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ తోపాటు వివిధ గ్రామాలలో మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అందులో భాగంగా మంగళవారం నాడు మండలంలోని నాగ్వర్ గ్రామంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు మహిళలకు మహిళా శక్తి చీరల చీరలను పంపిణీ చేశారు. అనంతరం గ్రంధాలయ కార్యాలయాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతగానో కృషి చేసిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన చీరల కంటే ప్రజా ప్రభుత్వంలో అందిస్తున్న చీరలు క్వాలిటీగా ఉన్నాయన్నారు. ఈ చీరలను అందించడంతో మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. ఈయొక్క కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, డిసిఎంఎస్సి మాజీ చైర్మన్ సిద్ధన్న పాటిల్, శ్రీ వీరభద్రేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి , సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు సతీష్ కుమార్, మండల యూత్ మాజీ అధ్యక్షుడు ప్రభాకర్, బస్వరాజ్ పటేల్, మాజీ ఎంపిటిసి శశికాంత్ పటేల్, మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్, మైనార్టీ నాయకులు సుల్తాన్ పటేల్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహంకాళి,శ్రీ వీరభద్రశ్వర కమిటీ సభ్యులు విట్టల్, విట్టల్,మాజీ ఉప సర్పంచ్ రాజ్ కుమార్, నాయకులు జ్ఞానేశ్వర్ రాజు కురుమ, అనిల్, పాండు, శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ అనిల్ కుమార్, అధికారులు మరియు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు

# చెకుముకి టాలెంట్ టెస్ట్ విజేతలను సన్మానించిన సంగారెడ్డి ఎమ్మెల్యే



**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిధి**

సదాశివపేట మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ - 2025 లో ప్రథమ స్థానం సాధించిన జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులు రోహన్ రెడ్డి, తహేర యూసుఫ్, ఖాజా మొయినుద్దీన్ లను స్థానిక MLA శ్రీ చింతా ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సన్మానించారు. సదాశివపేట పట్టణ మరియు మండలంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు పాల్గొన్న ఈ టాలెంట్ టెస్ట్ లో జీనియస్ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించినందుకు అభినందనలు తెలిపారు అలాగే SGF రాష్ట్ర స్థాయి ఫూట్ బాల్ విజేత అయిన ఉమ్మడి మెదక్ జిల్లా టీం సభ్యురాలు మరియు జీనియస్ విద్యార్థిని .అక్షర ను కూడా కూడా ఎమ్మెల్యే సన్మానించారు జీనియస్ స్కూల్ విద్యార్థులు , అన్ని రంగాలలో ప్రథమ స్థానం సాధిస్తున్నందుకు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ముద్ద నాగనాథ్, వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్, కరెస్పాండెంట్ రఘు వర్ధన్ రెడ్డి, డైరెక్టర్ అమరేందర్ రెడ్డి ప్రిన్సిపల్ ప్రీతి, ఉపాధ్యాయులు జ్ఞానేశ్వర్, ఉమారాణి, రాణా ప్రతాప్ సాయి కిరణ్ పాల్గొన్నారు

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**న్యాల్కల్ సూర్య మేజర్ న్యూస్ :**




సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్త ఉండాలనిహద్నూర్ ఎస్సై సుజిత్ అన్నారు. మంగళవారం నాడు మండలంలోని చాల్కి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో లో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హద్నూర్ ఎస్సై సుజిత్ పాల్గొని మాట్లాడారు. ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాం కింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటీపీ, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూ డదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నం బర్‌కు డయల్ చేయాలన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తమకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పక్కన చిరు వ్యాపారుల దుకాణాలు తొలగింపు

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం మున్సిపల్ పరిధిలోని రహదారుల పక్కనే ఏర్పాటుచేసిన చిరు వ్యాపారస్తుల సముదాయాలను మున్సిపల్ అధికారులు మంగళవారం జెసిబి తో తొలగించారు. కమిషనర్ బి.కిషన్ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం రహదారులపై ఏర్పాటుచేసిన చిరు వ్యాపార సముదాయాలను తొలగించాలని క్షేత్రస్థాయిలో పర్యటించి తొలగించారు. ఈ వ్యాపార సంస్థలు రహదారుల పక్కనే ఏర్పాటు చేస్తుండడంతో ప్రయాణ ఇబ్బందులు తలెత్తుతున్నాయని, త్వరలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టే అవకాశం ఉన్నందున తక్షణ చర్యలు తీసుకున్నారు. చిరు వ్యాపారస్తులు అధికారుల చర్యలకు సహకరించాలన్నారు. మెరుగైన రోడ్డు రవాణాకు ప్రణాళిక బద్ధంగా అభివృద్ధికి చర్యలు చేపడుతున్నారు. కార్యక్రమంలో సిఐ ఎం. రవీందర్ రెడ్డి ,శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది రవి, దినేష్, మున్సిపల్ సిబ్బంది, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.ల




# ఎన్నికల కోసమే చీరల పంపిణీ



**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిధి**

స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చీరాల పంపిణీ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారని మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు పైసల్ ఆరోపించారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలంగాణ పండగలు గుర్తులేక పోవడం దారుణమని, మహిళలకు ఇస్తున్న చీరలు ఏ పండుగకోసం ఇస్తున్నారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం చీరలు పంపిణి చేస్తుందని, రెండు సంవత్సరాలు గుర్తుకు రానీ చీరాల పంపిణి ఇప్పుడు ఎలా గుర్తుకొచ్చింది అని ప్రశ్నించారు. గ్రామాలల్లో ఇస్తున్న చీరలు మహిళా సంఘాలకు మాత్రమే ఇస్తున్నారని, గత ప్రభుత్వ హయాంలో బతుకమ్మ పండుగ సందర్భంగా 18 యేండ్లు పై బడిన ప్రతి అడా బిడ్డకు కేసీర్ ప్రభుత్వం ఇంటికి చీరాల పంపిణి చేసిందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.

## 27న జిఎంఆర్ కాలనీలో ఉచిత మెగా వైద్య శిబిరం

**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజీపల్లి సమీపంలో గల జిఎంఆర్ కాలనీలో ఈనెల 27వ తేదీన ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శిబిరంలో కంటి పరీక్షలు, కళ్లద్దాలు, షుగర్, జనరల్ మెడికల్ అండ్, కార్డియాలజీ పరీక్షలను నిపుణులైన వైద్యులు అందిస్తారని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. ఈ అవకాశాన్ని జిఎంఆర్ కాలనీవాసులు, పారిశ్రామిక ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దండే రమాకాంత్ విజ్ఞప్తి చేశారు.

# మూన్ లైట్ కేఫ్ అండ్ బాక్స్ క్రికెట్ ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు



**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిది**

సదాశివపేట పట్టణంలోని సాయిబాబా ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన మూన్ లైట్ అండ్ బాక్స్ క్రికెట్ ను ఏర్పాటు చేసిన టి. కార్తీక్ అండ్ మేనేజ్మెంట్ వారికి పులిమామిడి రాజు మొదటగా హార్దికశుభాకాంక్షలు తెలియ జేశారు. ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత ఎవ్వరి మీద ఆధార పడకుండా స్వయం ఉపాధి శక్తితో పై స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. నేటి కాలంలో చదువుకున్న వారి సంఖ్య రోజు రోజుకు ఎక్కువ అవుతుందని, అదేవిధంగా ఉద్యోగ అవకాశాలు కాంపిటీషన్లో భాగంగా తగ్గుతున్నాయని అందుకోసమే నేటి యువత ఉద్యోగాలపై ఆధారపడకుండా ఏదో ఒక స్వయం ఉపాధిని కల్పించుకొని తమ తెలివితేటలతో ముందుకు కొనసాగాలని సూచించారు. నేటి కాలంలో ప్రతిఒక్కరికి డబ్బుతో పాటు ఆయురారోగ్యాలు అవసరమని అందుకోసం శారీరక ఫిట్నెస్ అవసరమని, ఈ నెట్ క్రికెట్ అనేది చాలా వరకు ఉపయోగ పడుతుందన్నారు. కావున ప్రతి ఒక్క యువకుడు ఈ మూన్ లైట్ బాక్స్ క్రికెట్కు విచ్చేసి తమ యొక్క శారీరక దృఢత్వాన్ని, మరియు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవచ్చని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు అన్నారు. ఇంత చక్కటి అవకాశాన్ని సదాశివపేట ప్రజలకు కల్పించినందుకుగాను తాలెల్మ ఈశ్వర్ మరియు వారి కుమారుడు తాలెల్మ కార్తీక్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో టి.రాము, శివ, చంద్ర శేఖర్, పవన్, నవీన్, బిల్లకంటి శ్రీనివాస్, సోమ శంకర్, అనిల్ మరియు పి.. ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

**జిన్నారం మేజర్ న్యూస్:**



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని జిన్నారం ఇన్చార్జి ఎంఈఓ కుమారస్వామి అన్నారు. మంగళవారం మున్సిపల్ సమీపంలోని గిరిజన గురుకుల పాఠశాలలో పీఎం శ్రీ పథకంలో భాగంగా పాఠశాల స్థాయి ఆటల పోటీలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... గురుకుల పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు క్రీడల్లో రాణిస్తారని అభినందించారు. మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరమని, జిల్లా రాష్ట్ర జాతీయస్థాయిలో విద్యార్థులు రాణించి మున్సిపాలిటీకి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల్లో పాల్గొంటున్న విద్యార్థులకు ఆయన కరచాలనం చేసి అభినందనలు తెలిపారు. ఇదే నెలలో పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా ఇన్చార్జి ఎంఈఓ కుమారస్వామిని పాఠశాల ప్రిన్సిపల్ వెంకటయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వెంకటయ్య, వైస్ ప్రిన్సిపల్ సుధీంద్ర శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సామూహిక వందేమాతర గీతం ఆలాపన



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

మంగళవారం భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వందేమాతరం 150 జిల్లా కన్వీనర్ పవన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వందేమాతరం గేయాన్ని రచించి 150 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా బైపాస్ లోని శివాజీ చౌక్ లో సామూహిక వందేమాతర గీతాలపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి సంగారెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ శ్రీ బంకిం చంద్ర చటర్జీ గారు రచించి న ఈ గేయం మన దేశ స్వాతంత్ర పోరాటంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రణ నినాదం లో నిలిచిందని ఈ గేయం యావద్దేశాన్ని ఉద్యమ స్ఫూర్తితో నడిపించిందని ఈ గేయం బ్రిటిష్ వాళ్ళను మన దేశం నుండి పారదోలేందుకు మన స్వాతంత్ర సమరయోధులకు ఎంతో ధైర్యాన్ని నింపిందని అందుకే ఈ 150 సంవత్సరాల సందర్భంగా ఈ గేయాన్ని ప్రతి పల్లె పల్లెకు ప్రతి పౌరునికి ప్రతి విద్యార్థి విద్యార్థులకు చేరే విధంగా ప్రతి ఒక్కరి మదిలో దేశభక్తి నింపె విధంగా కార్యక్రమాన్ని చేపట్టాలని మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారని అందుకే ప్రతి ఒక్కరు కూడా మన దేశం కొరకు ఎటువంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు దేశ్పాండే బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిలు మాణిక్ రావు, రాజశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, పోచారం రాములు జిల్లా సెక్రటరీలు నాగరాజు, రవిశంకర్. పట్టణ అధ్యక్షులు వాసు, విజయ్ సీనియర్ నాయకులు మురలీధర్ రెడ్డి గురునాథ్ బిజెపి నాయకులు అజయ్ బూత్ ప్రెసిడెంట్ మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు

# వలస కూలిలతో లిముచ్చటించిన ట్రైనీ కలెక్టర్ ప్రతిబా శేఖర్



**న్యాల్కల్ సూర్య మేజర్ న్యూస్:-**

మండల కేంద్రమైన న్యాల్కల్ గ్రామంలో పత్తి పొలంలో పత్తి తీస్తున్న కూలీలతో ట్రైనీ కలెక్టర్ ప్రతిభా శేఖర్ ముచ్చటించారు.. పంటకాలం, పంటకు అయిన ఖర్చులు, దిగుబడి,ఆదాయం వివరాలను అడిగి తెలుసుకున్నారు,కూలీలకు సంబంధించి ఏ ప్రాంతం నుండి వచ్చారు, రాత్రి ఎక్కడ బస చేస్తారు, ఎన్ని రోజులు ఉంటారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు, చలికాలం దృష్ట్యా రాత్రి పడుకునేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు

# మెరుగైన వైద్యం అందించాలి

**న్యాల్కల్ సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ట్రైన్ కలెక్టర్ ప్రతిభా శేఖర్ వైద్యాధికారులను ఆదేశించారు. మండల కేంద్రమైన న్యాల్కల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం నాడు ట్రేని కలెక్టర్ ప్రతిభ శేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి పరిసర ప్రాంతాలను పరిశీలించి ప్రసవాలు, వ్యాక్సినేషన్, పేషెంట్లతో ఓపి పేషెంట్ల ట్రీట్మెంట్ ఎలా జరుగుతుందని ట్రైనీ కలెక్టర్ రోగాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి మొత్తం క్లీన్ గా ఉండడంతో వైద్య అధికారిని అభినందించారు. ఆమె వెంట డాక్టర్ వైశాలి మార్తా, సూపర్వైజర్ గోపీనాథ్, ల్యాబ్ టెక్నీషియన్ మానయ్య, , స్టాఫ్ నర్స్ మంజుల తదితరులు ఉన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



కాంగ్రెస్ ప్రభుత్వంలో భూములు లాక్కోవడం తప్ప అభివృద్ధి... శూన్యమని సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ ,మాజీ సిడిసి చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుచ్చిరెడ్డి అన్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి మండలం ,సంగారెడ్డి పట్టణం , కంది మండలం, కొండాపూర్ మండలానికి సంబంధించిన 21లక్షల 33వేల విలువ చేసే %జవీ=ఖీ% చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు పంపిణీ చేశారు రెండు సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన మున్సిపాలిటీలో ,గ్రామాలలో నయా పైసా అభివృద్ధి లేదు...కాంగ్రెస్ నాయకుల స్టేట్ మెంట్ లు మాత్రం ఉన్నాయి... పైసా పని లేదు ...ప్రకటనలకు పరిమితం తప్ప క్షేత్ర స్థాయిలో పనులు లేవు...శంకుస్థాపన చేస్తున్నారు... పనులు ప్రారంభించడం లేదు... కాంగ్రెస్ అన్ని రకాలుగా విఫలం అయ్యింది... ప్రజలను భయాందోళనలకు గురిచేసి జూబ్లీహిల్స్ లో దొంగ గెలుపు గెలిచారు...స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ను బొంద పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు... మహిళలకు 2500 లేవు, స్కూటీలు లేవు, తులం బంగారం లేదు, పెంచుతామన్న పెన్షన్ పెంచలే , రైతుల బంధు సక్రమంగా లేదు.. ప్రభుత్వం... 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం... ఇప్పుడు ఎందుకు చేయడం లేదు... ! బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదా.... బీసీలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది...పేద కుటుంబాలకు ఇవ్వాల్సిన చీరలను ప్రభుత్వం ప్రచారం కోసం వాడుకుంటుంది. గ్రామాలలో స్థానిక ఎన్నికలు ప్రకటన సందర్భంగా ఇందిరమ్మ చీరాల పంపిణీ. .. ఎన్ని చీరాలు పంపిణీ చెసిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం ఖాయం.చీరాల నాణ్యత, పంపిణీ విధానం, అర్హుల ఎంపికలో జరిగిన లోపాలను ప్రజలు గమనిస్తున్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను నిలదీయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.

# బీసీలకు వార్డు రిజర్వేషన్ లేకపోవడంపై ఆగ్రహం

## జిల్లా పంచాయతీ అధికారికి గ్రామస్తుల వినతి పత్రం



**కొండాపూర్**

మండలంలోని హరిదాస్ పూర్ గ్రామంలో బీసీ జనాభా 50 శాతం ఉన్నప్పటికీ ఒక్క వార్డ్ మెంబర్ కూడా బీసీ రిజర్వేషన్ రాకపోవడంపై గ్రామస్తులు తీవ్రంగా స్పందించారు. రిజర్వేషన్ ప్రక్రియలో జరిగిన అన్యాయంపై మాజీ సర్పంచ్ షఫీ, శివరాజ్ గ్రామ ప్రజలతో కలిసి మంగళవారం జిల్లా పంచాయతీ అధికారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఒకవైపు 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించి, కోర్టు కొట్టివేయడంతో పాత రిజర్వేషన్ల ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఆ ప్రక్రియను అనుసరించాల్సిన మండల అధికారులు, రిజర్వేషన్ ఖరారు చేసే సమయంలో హరిదాస్ పూర్ ఒక్క బీసీ వార్డు కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యం ప్రదర్శించారని ఆగ్రహం వ్యక్తమైంది. 50 శాతం బీసీ జనాభా ఉన్న గ్రామంలో వార్డ్ ప్రాతినిధ్యం లేకపోవడం "టెక్నికల్ ప్రాబ్లమా..? అధికారుల అలసత్వమా..?" అని ప్రశ్నించారు. ఇప్పటికైనా అన్యాయం సరిదిద్దుతూ బీసీలకు కనీసం ఒక వార్డు మెంబర్ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బీసీ సంఘాల ప్రతినిధులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంగీతం గ్రామంలో నూతన గ్రంథాలయ కార్యాలయం ప్రారంభించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని సింగీతం గ్రామంలో మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశాలమేరకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, మరియు నూతనంగా నిర్మించిన గ్రంథాలయం పబ్లిక్ రీడింగ్ భవనం ను ప్రారంభించారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య మహిళలకు చీరల పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు చదువులు రాణిస్తే ఆ కుటుంబం బాగుపడుతుందని, మహిళల ప్రగతి దేశ ప్రగతి అన్నారు,మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను 3.5 కోట్ల రూపాయలను వారి అకౌంట్లలో జమ చేసిందన్నారు. 18 సంవత్సరాలు నిండి ఆధార్ కార్డు ఉన్న ప్రతీ ఒక్క మహిళకు ఇందిరమ్మ చీరలను అందిస్తామన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు,రాయికోడ్ మండల తాజా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విదర్షన్ రెడ్డి,మాజీ సీడీసీ చైర్మన్ శశికాంత్ పటేల్,మాజీ డీసీఎంఎస్ ఛైర్మెన్ సిద్దన్న పటేల్,మాజీ జడ్పీటీసీ మల్లికార్జున్ పటేల్,మాజీ ఎంపీపీ బస్వరాజు పటేల్, శ్రీ వీరభద్రేశ్వర టెంపుల్ చైర్ మెన్ సతీష్ కులకర్ణి, టెంపుల్ డైరెక్టర్ లు భీమన్న,కృష్ణవేణి వీరేశం,మాజీ సర్పంచ్ కేదార్ నాథ్ పటేల్,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ వినయ్ కుమార్,సింగీతం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాజిద్,యూత్ అధ్యక్షుడు మూస పటేల్, నాయకులు మహమ్మద్ రఫిక్ మియా,రాజు కురుమ,సుల్తాన్, మాజీ %జుఖుఎం% సొసైటీ చైర్మన్ బాలయ్య,డైరెక్టర్ బాలమని పెంటయ్య,మోగులయ్య, అనిల్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ మోహన్,నాయకులు మహిళలు యువకులు పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు చీరల పంపిణీ

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

ఇండియా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు మండల కేంద్రమైన న్యాల్కల్ తో పాటు చాల్కి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేసిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన చీరల కంటే ప్రజా ప్రభుత్వంలో అందిస్తున్న చీరలు క్వాలిటీగా ఉన్నాయన్నారు. ఈ చీరలను అందించడంతో మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ ఎస్ సి చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, నాయకులు గిరీష్ రావు జోషి విశ్వనాథ్, బద్రు స్వామి, విజయ్, జక్కుల సురేష్, ఎరుపుల అడివప్ప, బొల్లి శ్రీనివాస్, చాల్కి పంచాయతీ కార్యదర్శి రవికుమార్, డ్వాక్రా సీసీ బి రజినీకాంత్ , కాంగ్రెస్ చాల్కి పార్టీ అధ్యక్షుడు ఇస్మాయిల్ ఖాన్, మాజీ సర్పంచ్ బి రాజేష్, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు టీ జనార్దన్ రెడ్డి, యు. రాజప్ప. సిహెచ్ అంజన్న ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

**కొండాపూర్ మేజర్ న్యూస్**



తొగర్ పల్లి గ్రామానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ చేతుల మీదుగా అందజేశారు. లబ్ధిదారులు గోపులారం సంతోష ?23,000 బొడ్డు క్రాంతి ?13,500 కుమ్మరిగొల్ల మధు ?21,500 మొత్తం గా ?58,000 చెక్కులు మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ"పేదవారి ఇబ్బందులు, వైద్య ఖర్చులు, అత్యవసర పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిజమైన అవసరమున్న వారిని ఆదుకుంటోంది. అని తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్రోళ్ల రవి మాట్లాడుతూ మా గ్రామంలో ఎవరికీ ఇబ్బందులు ఉన్న ఎమ్మెల్యే చొరవ తీసుకో ఇలాంటి ఇబ్బందులు లేకుండా సహాయం చేస్తున్నారని మా గ్రామంలో ముగ్గురుకి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు

# ఇందిరమ్మ చీరల పంపిణీ

**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిది**



వెంకటాపూర్ గ్రామంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఒగ్గు శ్రీనివాస్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు దుర్గంబోయిన కృష్ణ ఎక్స్ మండల కో ఆప్షన్ సభ్యుడు ఖలీల్. వార్డ్ మెంబర్స్ ప్రేమానందం నరేందర్ శ్రీనివాస్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్. నాయకులు నరేష్ చిలువేరి వెంకటేశం దుర్గంబోయిన చిన్న పోచన్న. జి లక్ష్మణ్. హైదర్ అలీ. కుమార్ నర్సింలు మరియు డ్వాక్రా మహిళలు పాల్గొనడం జరిగింది.

# 18 వ నారికేళ పూజా కార్యక్రమానికి చింతా ప్రభాకర్ మరియు శివరాజ్ పాటిల్ ని ఆహ్వానించిన సాహితీ రాము గురు స్వామి

సంగారెడ్డి లోని ఓడిఎఫ్ కాలనీలో సాహితి రాము గురు స్వామి స్వగృహం వద్ద నవంబర్ 30 వ తేదీన జరుగు 18వ మహా పడిపూజ, నారికేళ పూజా కార్యక్రమానికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సాహితీ రాము గురు స్వామి మాట్లాడుతూ ఆదివారం నాడు 18వ నారికేళ పూజా కార్యక్రమానికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగిందని, ఆదివారం నాడు అత్యంత భారీ ఎత్తున మహా పడి పూజ నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ మహా పడిపూజ కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గురు స్వాములు, శ్రీశైలం గౌడ్, పరమేశ్వర్ గౌడ్, విశ్వనాథ్ రావు, సత్యనారాయణ, శివరాజు పాటిల్, చింత గోపాల్, చింత సాయినాథ్, బరాడి శివ, జయరాములు గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# చదువుతోనే పిల్లలకు బంగారు భవిష్యత్....



**అక్బర్ పేట భూంపల్లి నవంబర్ (25) మేజర్ న్యూస్**

అక్బర్ పేట్ భూంపల్లి మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సీసీ కెమెరాలను దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పేదరికం విద్యకు అడ్డు కాకూడదని వారు పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. విద్యతోనే పిల్లలకు బంగారు భవిష్యత్ ఉందన్నారు. సీసీ కెమెరాల తో నేరాలను నియంత్రించవచ్చని తెలిపారు. ఒక్క సీసీ కెమెరా 100 మందితో సమానంగా పని చేస్తాయని అన్నారు. అనంతరం మండలంలోని మోతె గ్రామంలో ప్రీ ప్రైమరీ స్కూల్ భవనాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రవేట్ కు దీటుగా విద్యను అందిస్తున్నారని, ప్రైవేలు పాఠశాలలకు వెళ్లి డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వం యొక్క లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. దుబ్బాక నియోజకవర్గం వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం చేయడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ షేర్ల కైలాస్, అక్బర్ పేట భూంపల్లి మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి, బిఆర్ఎస్ నాయకులు చింతల కృష్ణ, మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ

**కొండాపూర్ మేజర్ న్యూస్**



గారకుర్తి గ్రామంలో ఈరోజు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమానికి ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, కాంగ్రెస్ నాయకులు బల్వంత్ రెడ్డి, గ్రామ పెద్దలు, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు మాట్లాడుతూ ప్రభుత్వము మహిళల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, ఉచిత చీరల పంపిణీ వంటి పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక, సామాజిక స్థాయిలో బలాన్ని అందించడమే లక్ష్యమని తెలిపారు. గ్రామంలోని మహిళలు ఈ కార్యక్రమంతో సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకుడు బలవంత రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, మహిళల ఆత్మవిశ్వాసం పెంపొందేలా ఇలాంటి సంక్షేమ పథకాలు మరింత విస్తృతంగా అమలు అవుతాయని అన్నారు.

# రైతుల పేదల పక్షపాత ప్రభుత్వం మాది ...

## ఎమ్మెల్యే రోహిత్ రావు

**పాపన్నపేట మేజర్ న్యూస్:**




మహిళా ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది అని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మండల పరిధిలోని పొడిచన్ పల్లి రైతు వేదికలో స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ చేసినారుఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం రైతుల పేదల పక్షపాత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, రాష్ట్ర ప్రభుత్వం మహిళలు అన్ని రకాలుగా అభివృద్ధి సాధించేందుకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు, గ్యాస్ సబ్సిడీ, సన్న బియ్యం, ఉచిత కరెంటు, వడ్డీ లేని రుణాలు ,ఇందిరా మహిళ శక్తి చీరలు,తదితర సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నదని, వీటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు . ఈ వడ్డీ లేని రుణాలతో మహిళల్లో ఒక ధైర్యం, నమ్మకం, ఆత్మ విశ్వాసం ఏర్పడిందని అన్నారు. మహిళలు ఒకేపనికి పరిమితం కాకుండా, అని రంగాల్లో అభివృద్ధి చెందాలని, మహిళల పేరు మీదనే కల్యాణ లక్ష్మి, ఇందిర మహిళా శక్తి చీరల వంటి పథకాలు అందిస్తుందన్నదని తెలిపారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను చేపడుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు వడ్డీ లేని రుణాల రాయితీ కింద 30 కోట్ల 50 లక్షలు చెక్కును అందించడం జరిగింది అన్నారు ఈరోజు ప్రత్యేకంగా 11 వేల మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు 8.89 కోట్లు వడ్డీరాయితీ

అందించామన్నారు మహాలక్ష్మి పథకం కింద 04 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేయగా 100 కోట్ల రూపాయలు మహిళలు లబ్ధి పొందడం జరిగిందన్నారు. అలాగే గృహ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ సౌకర్యం పై 28 కోట్ల 65 లక్షల రూపాయలు లబ్ధిదారుల జీరో అకౌంట్ లో జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట ఎంపీడీవో విష్ణువర్ధన్, ఎంపీఓ శ్రీశైలం ,ఏపీఎం రాజు, పాపన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద నాయక్ , మాజీ జెడ్పిటిసి మల్లప్ప నాయకులు ప్రభాకర్ రెడ్డి ,ఆకుల శ్రీనివాస్, శ్రీకాంత్ అప్ప ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటికీ ఇందిరమ్మ చీరల పంపిణీ..

**పుల్కల్ మేజర్ నూస్**

గౌరవ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో ఇంటింటికి ఇందిరమ్మ చీరలను వేడుకలాగా అందించడం జరుగుతుందని చక్రియాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ సి హెచ్ రాజశేఖర్ మరియు ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి తెలియచేయటం జరిగింది. మహిళా సంఘాల సభ్యులకే కాకుండా అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందించాలని, మహిళా సంఘాల్లో చేరేలా మహిళలను ప్రోత్సహించాలని వివిధ మహిళా సంఘాలకి వారికి సూచించడం జరిగింది మహిళల కోసం ప్రభుత్వం అనేక పథకాలు తీసుకురావడం గర్వించదగ్గ విషయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆనందం, అంజిరెడ్డి,ఆర్ సత్యనారాయణ, విష్ణువర్ధన్ రెడ్డి, మల్లయ్య,ఏ రాములు, పెంటయ్య, టి శ్రీశైలం, ఆర్ రమేశ్,రేషన్ డీలర్ దేవదాస్, బుడ్డయ్య, లక్ష్మీనారాయణ, గ్రామ సమైఖ్య సంఘం సభ్యులైన లక్ష్మి, దుర్గమ్మ,వివిధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెనా గులాబీ జెండా

**కొండపాక మెజర్ న్యూస్....**

మండల పరిధిలోని ప్రతి పల్లెలో గులాబీ జెండా ఎగురవేయాలని మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ అన్నారు గ్రామంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు నేడు ఉదయం 9 గంటలకు అంకిరెడ్డిపల్లి గ్రామం నుండి కార్యక్రమం మొదలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జి ప్రతాపరెడ్డి ఎమ్మెల్సీ యాదవ రెడ్డి సూచనలతో కార్యక్రమాలు నిర్వహిస్తామని పార్టీని చేయడానికి కార్యక్రమాన్ని చేపడుతున్నామని గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు 6గ్యారెంటీ లతో మోసపూరిత మాటలు చెప్పి అధికారం చేపట్టారని వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ మోసం చేయడంతో వారికి ఓటుతో బుద్ధి చెప్పాలని వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారిని గెలిపించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు భాను బాబు మద్దుమ్ చందు రాకేష్ సాయి కిరణ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు



# ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య...

**పాపన్నపేట మేజర్ న్యూస్:**

మనస్తాపంతో ఉరి వేసుకొని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపిన మేరకు వివరాలు...గ్రామానికి చెందిన గడ్డమీది ఉమామహేశ్వర్(23) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి భార్య దీపికతో గత కొన్ని రోజులుగా సంసార విషయంలో చిన్నపాటి గొడవలు జరుగుతున్నాయి. సోమవారం మధ్యాహ్నం సమయంలో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. అనంతరం ఇంట్లో నుండి మనస్తాపంతో బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబీకులు చుట్టూ పక్కల వెతికారు మంగళవారం ఉదయం గ్రామంలోని ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న చెట్టుకు ఉరి వేసుకుని కనిపించాడు. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. పంచనామా నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి మృతుడి తండ్రి వెంకటేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు దర్యాప్తు పేర్కొన్నారు.

# నాణ్యవంతమైన పనులు చేయాలి..

**పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్**

పెద్ద శంకరంపేటలో చేపట వలసిన అభివృద్ధి పనులు నాణ్యమైన వంతంగా చేపట్టాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి సూచించారు.. ఇటీవల కాలంలో పెద్ద శంకరంపేటలో సిసి రోడ్డు నాణ్యత లేకుండా నిర్మించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని తమ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు.. ప్రస్తుతం అదే రహదారిపై మళ్లీ 15 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.. ఇలాంటి దుస్థితి మరో మారు చోటు చేసుకోకుండా ప్రతి ఒక్కరూ పనులను నాణ్యమైన వంతంగా చేపట్టాలని సూచించారు.. అధికారులు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు..



# 84 గ్రామ సర్పంచ్‌లను కాంగ్రెస్ కండువా తో గెలిపించుకురండి

## సీఎం రేవంత్ రెడ్డి ని కలిపించి గ్రామాలకు నిధులు ఇప్పిస్తా జగ్గారెడ్డి



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

.మనం అధికారం లో లేనప్పుడు , కష్ట కాలంలో ఎవరైతే కాంగ్రెస్ కండువా కప్పుకుని తిరిగారో, డబ్బులు లేకున్నా వారినే సర్పంచ్ అభ్యర్థి గా నిలబెట్టండి.. గెలిపించుకుని రండి అని జగ్గారెడ్డి అన్నారు....ప్రభుత్వం వచ్చిన తర్వాత పార్టీ లోకి వచ్చిన వారిని సర్పంచ్ అభ్యర్థిగా ఎంపిక చేయకండి ...ఎస్సీ, బీసీ, ఎస్టీ రిజర్వేషన్ లు ఉన్న గ్రామాల్లో డబ్బులు లేని నిజమైన కార్యకర్తలు ఉంటే వారినే ఎంపిక చేయండి. ఆ గ్రామం లో ఉన్న కార్యకర్తలు, నాయకులు ఆర్థికంగా వారికి సహకరించి గెలిపించండి.... సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ,మల్లిఖార్జున ఖర్గే నాయకత్వం లో సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలు , మహిళలకు ఉచిత బస్సు, ఐదువందల కే గ్యాస్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రెండు లక్షల రుణ మాఫీ, వరికి రూ.500 బోనస్, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంట్ వంటి పథకాలు చెప్పి ప్రజలను ఓట్లు అడగండి ..కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఓటమి కి ప్రయత్నం చేసే కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఎంతటివారైనా వాళ్ళను నేను క్షమించను .... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు టీజిఐఐసి కార్పొరేషన్ చైర్ పర్సన్ నిర్మల సహకారం తో సంగారెడ్డి నియోజకవర్గం లో పరిశ్రమల స్థాపనకు ఏర్పాట్లు జరుగుతున్నాయి..... పరిశ్రమల స్థాపన కోసం రైతులు స్వచ్ఛందంగా ముందుకు వస్తేనే భూములు తీసుకుంటున్నాం.... పరిశ్రమలు ప్రారంభమైతే ఈ ప్రాంత యువతకు ఉపాధి, ఉద్యోగాలు దొరుకుతాయి... టీజిఐఐసి చైర్ పర్సన్ గా నిర్మల సంగారెడ్డి , పఠాన్ చెరు నియోజకవర్గాల్లో పరిశ్రమల స్థాపన కోసం పనులన్నీ దగ్గరుండి పర్యవేక్షిస్తుంది ?...సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు మళ్లీ చెబుతున్నా..... రానున్న మూడేళ్ల తర్వాత వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే గా నిర్మలనే పోటీ చేస్తది.... రాహుల్ గాంధీ, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ లు ముగ్గురు కలిసి చెప్పినా నిర్మల నే కాంగ్రెస్ క్యాండిడేట్ గా ఉంటది..... నేను పోటీ చేస్తానని అనుకోకండి

నిర్మల నే అనుసరించండి

.ఉమ్మడి రాష్ట్రం లో కాంగ్రెస్ గవర్నమెంట్ లో నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు సీఎం రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ముగ్గురు ముఖ్యమంత్రుల సహకారం తో ఒక ఐఐటి, సంగారెడ్డి- పఠాన్ చేరు ఫోర్ వే రోడ్ లైన్ , ఆకొలా నాందేడ్ రోడ్, సంగారెడ్డి కి మంజీరా నీళ్ళు, అగ్రికల్చర్ యూనివర్సిటీ తో పాటు ఎన్నో మౌలిక వసతుల కోసం అభివృద్ధి కార్యక్ర మాలు చేసిన చరిత్ర మనది మొన్న ఎన్నికల్లో నన్ను ఓడగొట్టినా, సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి నిధులు తీసుకు వస్తూనే ఉన్నా కదా.. ...ఈ విషయం కూడా నియోజకవర్గ ప్రజలకు చెప్పుకోండి సంగారెడ్డి నియోజకవర్గ గ్రామ పంచాయతీ ల ఎన్నికల కమిటీ సభ్యులుగా చేర్యాల ఆంజనేయులు, నిర్మల, తోపాజి అనంత్ కిషన్, రామ్ రెడ్డి, తోగర్పల్లి ప్రభు, చిద్రుప్ప రఘు గౌడ్ లు ఉంటారు.... ఎన్నికల విషయం లో ఏ పనులున్న ఈ ఆరుగురిని సంప్రదించగలరు.... నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు వాళ్ళ పరిధి లోని గ్రామాలను పర్యవేక్షిస్తారు అని జగ్గారెడ్డి అన్నారు.

# 'గ్రామ పంచాయతీ' ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**



పకడ్బందీగా ప్రశాంత వాతావరణం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా లో పకడ్బందీగా, ప్రశాంత వాతావరణం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి డీ.ఎల్.పీ.ఓలు, ఎం.పీ.డీ.ఓలు, ఎం.పీ.ఓలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని, పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు.అధికారులకు సెలవులు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. నిఘా బృందాలను నియమించి, పకడ్బందీగా కోడ్ అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమిస్తూ, ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను ఇప్పటికే నిర్వహించడం జరిగిందన్నారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రిని జాగ్రత్తగా సరి చూసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఎక్కడైనా సదుపాయాలు లేకపోతే యుద్ధప్రాతిపదికన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్ వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ తదితర అన్ని ప్రక్రియలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణతో ముడిపడిన అంశాలపై, నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను గడువు లోపు పరిష్కరించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పీ సీ.ఈ.ఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, నోడల్ అధికారులు, డీ.ఎల్.పీ.ఓలు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన కలెక్టర్.



జాతీయస్థాయిలో జరిగిన రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శిని (ఆర్ బీవీపీ 2025) లో సంగారెడ్డి జిల్లా విద్యార్థులు ప్రత్యేక ప్రతిభ కనబరిచారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్ ఆర్ ఐ ఈ ప్రాంగణంలో నవంబర్ 18 నుంచి 23 వరకు జరిగిన ఈ ప్రదర్శనలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇస్నాపూర్‌కు చెందిన విద్యార్థులు అంకిత్ కుమార్, శాంసన్ రూపొందించిన స్మార్ట్ లైఫ్ సవర్ స్టిక్ ఫర్ ఫార్మర్స్ ప్రాజెక్టు ప్రత్యేక బహుమతి గెలుచుకుంది.రైతుల ప్రాణ రక్షణలో ఉపయోగపడగల ఈ ఆవిష్కరణను జాతీయ నిర్వాహకులు ప్రశంసించారు. ప్రాజెక్టుకు పేటెంట్ హక్కులు పొందేందుకు కావలసిన పత్రాలను సిద్ధం చేసి సంబంధిత విభాగాలకు పంపినట్టు తెలిపారు.విద్యార్థులు అంకిత్ కుమార్, శాంసన్, గైడ్ టీచర్ భాస్కర్ దేశ్ ను జిల్లా అధికారులు అయిన కలెక్టర్ ప్రవీణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డి ఇ ఓ వెంకటేశ్వర్లు, సీఎంఓ వెంకటేశం, ఏమో ఓ బాలయ్య, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, డీసీబ్ సెక్రటరీ లింబాజీ, జీసీఈఓ సునీత కన్నా, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ వెంకటస్వామి అభినందించారు.

## వడ్డీలేని రుణాల పంపిణీలో పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే

**చేర్యాల మేజర్ న్యూస్ ....**



సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన రైతువేదికలో చెరియల్, కొమురవెల్లి, మద్దూర్, దుల్మిట్ట మండలాలకు చెందిన మహిళల స్వయం సహాయక సంఘాలకు వడ్డిలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వడ్డిలేని రుణాల పథకం గతంలో బి .ఆర్. ఎస్. ప్రభుత్వం ప్రారంభించగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని కొనసాగించడం అభినందనీయమని పేర్కొన్నారు. మహిళల అభివృద్ధికి దోహదపడే పథకాలను ఏ ప్రభుత్వం అయినా ముందుకు తీసుకెళ్లడం ఎంతో ప్రశంసనీయం అని ఆయన అన్నారు.20 లక్షల రుణం తీసుకున్న మహిళలకు కేవలం ఐదు లక్షలకే వడ్డిలేని రుణం వర్తించడం కాకుండా, ఆ పరిమితిని మహిళల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మరింతగా పెంచాలని మహిళల తరఫున ప్రభుత్వాని విజ్ఞప్తి చేస్తున్నామని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో సిద్ధిపేట జిల్లా కలెక్టర్ హైమావతి,అడిషినల్ ఆర్డివో సుదీర్ ,తహసిల్దార్ దిలీప్ నాయక్ ,మండల సమాఖ్య అధ్యక్షులు ,తదితరులు పాల్గొన్నారు

## భర్తను నిలదీసిన భార్య

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

వేరే మహిళ తో వివాహేతర సంబంధం పెట్టుకున్న తన భర్త తనను, తన పిల్లలను ఇంట్లో నుండి గెంటేశాడని పోలీసులు జోక్యం చేసుకుని తనకు న్యాయం చేయాలని కోరుతూ నారాయణరావుపేట మండల కేంద్రానికి చెందిన బాల్ లక్ష్మి అనే మహిళ తన పిల్లలతో కలిసి భర్త ఇంటి ముందు నిరసనకు దిగి, భర్త ను నిలదీసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారాయణరావుపేట కు చెందిన బాల్ లక్ష్మికి అదే గ్రామానికి చెందిన భూంరాజు తో 2005వ సంవత్సరంలో పెద్దల సమక్షంలో తమకు వివాహం జరిగిందని, తమకు 18 ఏళ్ల కుమారుడు, 16 ఏళ్ల కుమారై సంతానం ఉండగా, కొద్ది కాలం క్రితం తన భర్త తమ ఇంటి సమీపంలోని మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని, నిత్యం తనను తన పిల్లలను తిడుతూ, కొడుతూ చివరికి ఇంట్లో నుండి గెంటివేశాడని తెలిపింది. పలుమార్లు పెద్దల సమక్షంలో మాట్లాడినప్పటికీ అతని తీరు మార్చుకోవడం లేదని వాపోయింది. అనంతరం తన భర్త పై చర్యలు తీసుకోని, తనకు తన పిల్లలకు న్యాయం చేయాలని కోరుతూ రూరల్ పోలీస్ స్టేషన్లో భర్త రాజు పై ఫిర్యాదు చేసింది.

# పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమ ఫలాలు..

పెద్ద శంకరంపేట.. మేజర్ న్యూస్



పార్టీలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు.. మంగళవారం పెద్ద శంకరంపేటలోని రైతు వేదికలో 41 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందించడంతోపాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో.. పాత గ్రామపంచాయతీ ఆవరణలో.. పాత బస్టాండ్ ఆవరణలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.. మహిళలకు ఆర్థికంగా ఎదగడానికి కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందించిందని వివరించారు.. స్త్రీ నిధి ద్వారా.. మహిళా సంఘాలకు ప్రత్యేకంగా బ్యాంకులు రుణాలను అందజేయడం జరుగుతుందని మహిళలు ఈ రుణాలను సద్వినిగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.. ఇందిరమ్మ మహిళ పథకం ద్వారా మహిళలందరికీ ఇందిరమ్మ చీరలను సరఫరా చేయడం జరిగిందన్నారు.. అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ గృహాలను మంజూరు చేస్తామని.. బిల్లులు కూడా ప్రభుత్వం తొందరగానే మంజూరు చేస్తుందని ఆయన పేర్కొన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకే తమ ఓటు వేసి గెలిపించాలని.. తద్వారా అన్ని రకాలుగా పంచాయతీలు అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.. బి ఆర్ ఎస్ నాయకుల మాటలను ఎన్నికల సమయంలో ప్రజలు ఎవ్వరు కూడా నమ్మవద్దని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో పేట తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో షాకిర్ అలీ. ఖేడ్ డివిజన్ నాయకులు వినోద్ పాటిల్. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయిని మధు నారా గౌడ్ మురళి పంతులు ఆర్ ఎన్ సంతోష్ కుమార్.. రాజేందర్ గౌడ్. మాజీ ఎంపీపీ బాసద రాజు పున్నయ్య లక్ష్మణ్.. అధిక సంఖ్యలో ఆయా గ్రామాలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## డబల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించిన హౌసింగ్ పిడి మాణిక్యం..



రామాయంపేట మేజర్ న్యూస్

రామాయంపేట పట్టణం లోని మరియు నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ,కల్వకుంట గ్రామాలలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంగళవారం హౌసింగ్ పీడీ మాణిక్యం పరిశీలించడం జరిగింది. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి చాలా రోజులవుతున్నందున తలుపులు కిటికీలు దెబ్బతిన్నాయి. వాటిని రిపేర్ చేయించి లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలోతాహసిల్దార్ శ్రీనివాస్,మండల పంచాయతీ అధికారి వెంకటనర్సింహ రెడ్డి, హౌసింగ్ ఏఈ సంధ్య, కార్యదర్శి రాములు, పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్..



రామాయంపేట మేజర్ న్యూస్

నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారము మరియు దాని యొక్క ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విద్యార్థులందరూ మన తెలంగాణలోని లభించే వివిధ రకాల గుడాలు, మిల్లెట్స్(చిరుధాన్యాలు) తో చేసిన ఆహార పదార్థాలు మొదలగు ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను పాఠశాల తీసుకొని వచ్చారు.

## ఘనంగా రేణుకా మాతా అభిషేకం:

కొల్చారం మేజర్ న్యూస్.....

ఆదిశక్తి పరాశక్తి రేణుకా ఎల్లమ్మను దర్శించుకుంటే అన్ని శుభాలే కలుగుతాయని కాముగారి శ్రీకాంత్ గౌడ్ శ్రీజ (శిరీష ) కుటుంబ సభ్యులు అన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ 5 వ వార్షికోత్సవము ఆనంతరం 27 వ మంగళవారం నాడు మంగళపర్తి గ్రామానికి చెందిన శ్రీకాంత్ గౌడ్ శ్రీజ (శిరీష) కుటుంబ సభ్యులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక, అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా ఆలయ అర్చకులు బస్వరాజ్ శర్మ మంత్రో చ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు . ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, కిరణ్ గౌడ్, భరత్ గౌడ్, శరత్,సురేష్ గౌడ్,సత్యనారాయణ, నర్సిములు గౌడ్,శేఖర్ గౌడ్, సుధాకర్ గౌడ్, నారాయణ గౌడ్, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్‌లో అవుసులకుంట కట్ట నేలమట్టం

తూప్రాన్ : మేజర్ న్యూస్

తూప్రాన్ పట్టణంలో ప్లాట్ల కోసం అవుసులకుంట కట్టను అక్రమంగా చెరబట్టి నేలమట్టం చేసిన ఘటనపై స్థానికంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. చెరువు, కుంట కట్టలు తొలగించి రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మార్గం సుగమం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ సందర్భంగా బీజేపీ తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షుడు భూమన్నగారి జానకిరామ్ గారు మాట్లాడుతూ, "నీటి నిల్వలకు ప్రాణాధారమైన కుంట కట్టను బుల్‌డోజర్లతో నేలమట్టం చేయడం తీవ్రంగా ఖండించాల్సిన పని" అని పేర్కొన్నారు. వెంటనే ఘటనపై విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆయన డిమాండ్ చేశారు.అవుసులకుంట కట్ట తవ్వకం, చెరబాట వెనుక మున్సిపల్ మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రభావశీలులు పేర్లు వినిపిస్తున్నాయని భూమన్న గారు ఆరోపించారు. ఇలాంటి అక్రమ లేఅవుట్లు, అనుమతిలేని ప్లాట్లు తూప్రాన్ పరిధిలో పెరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం ఆందోళనకరమని ఆయన అభిప్రాయపడ్డారు.ఇప్పుడే నియంత్రణ చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో చెరువుల కట్టలు, కుంట కట్టలు యథేచ్ఛగా మాయమయ్యే పరిస్థితి నెలకొంటుంది" అని జానకిరామ్ గారు హెచ్చరించారు. అధికారుల నిర్లక్ష్యం కొనసాగితే భారతీయ జనతా పార్టీ ప్రజలతో కలిసి బహిరంగ నిరసనలు, చట్టబద్ధమైన ఉద్యమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన స్పష్టం చేశారు.భవిష్యత్తులో ఇటువంటి అక్రమ భూకబ్జాలను అరికట్టేందుకు తూప్రాన్ పట్టణంలో అన్ని చెరువులు, కుంటల పరిరక్షణకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, బాధ్యత ఉన్న అధికారులను నియమించాలని బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజలు కూడా అనుమతులేమీ లేని ప్లాట్ల కొనుగోళ్లకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి

## ఉచిత మేఘా మల్టీ సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం

తూప్రాన్ మేజర్ న్యూస్

తూప్రాన్ పట్టణంలో అర్.వి.ఎం హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మేఘా మల్టీ సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం మంగళవారం విజయవంతంగా నిర్వహించారు. ఆశాజ్యోతి డయగ్నాస్టిక్ సెంటర్ ఆవరణలో లయన్ పి. మల్లేష్ గౌడ్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని లయన్స్ గవర్నర్ లయన్ అమర్ నాథ్ రావు రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలను అందించడం ఒక మహోన్నత సేవా కార్యక్రమమని పేర్కొన్నారు. సమాజంలోని ఆర్థికంగా వెనుకబడినవారికి నాణ్యమైన వైద్యం అందేలా లయన్స్ క్లబ్ చేపట్టే ప్రయత్నాలు ప్రశంసనీయం అని అభినందించారు.శిబిరంలో కార్డియాలజీ, ఆర్థోపెడిక్, న్యూరాలజీ, జనరల్ మెడిసిన్‌తో పాటు పలు విభాగాలకు చెందిన నిపుణ వైద్యులు పాల్గొని ప్రజలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులను కూడా నిర్వాహకులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో తూప్రాన్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త, ప్రోగ్రామ్ చైర్మన్ లయన్ పి. మల్లేష్ గౌడ్, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ లయన్ డా. ఎల్. శ్రీనివాస్ రెడ్డి, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ లయన్ మర్రి ప్రవీణ్ కుమార్, రీజియన్ చైర్మన్ లయన్ సంజయ్ గుప్త, రీజినల్ కో ఆర్డినేటర్ లయన్ శ్రీనివాస్ గుప్త, తూప్రాన్ లయన్స్ క్లబ్ సెక్రటరీ సీనియర్ జర్నలిస్ట్ లయన్ డా. జానకిరామ్ సిఆర్, ట్రెజరర్ లయన్ నీల ప్రవీణ్ కుమార్ గుప్త, లయన్ డా. ప్రదీప్ సింహ, బుద్ద భాగ్యరాజ, లయన్ పల్లెర్ల బాలేష్ గుప్త, లయన్ డా. అప్సర్ భాయ్, లయన్ కుమ్మరి రమేష్, లయన్ చకిలం సంతోష్ గుప్త, లయన్ బి. రవి, లయన్ బొడ్డు విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తపస్ నిరంతర కృషి..

పెద్ద శంకరంపేట.. మేజర్ న్యూస్




ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నిరంతరం కృషి చేస్తుందని తపస్ మెదక్ జిల్లా అధ్యక్షుడు జి ఎల్లం అన్నారు.. మంగళవారం పెద్ద శంకరంపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తపస్ జిల్లా కార్యవర్గ సమావేశం.. నాలుగు మండలాల తపస్ నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను ఎన్నుకున్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ దేశభక్తిని కలిగి ఉంటుందని తపస్ విధి విధానాల గురించి ఆయన వివరించారు.. తపస్ పేట మండల అధ్యక్షుడుగా సత్య కుమార్.. పెద్ద శంకరంపేట మండల తపస్ ఉపాధ్యాయ సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్ సత్యకుమార్.. ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మెదక్ జిల్లా తపస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి . ఎల్లం.. చల్ల లక్ష్మణ్ లు ప్రకటించారు.. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర జిల్లా మండల నాయకులు రమేష్ దేవానంద్ సంతోష్ గుజరి రవి బేతయ్య ఉదయ్ కుమార్ కాన్సిరాం జాదవ్ గురు చరణం సంతోష్ తదితరులు పాల్గొన్నారు..

## వెంకటపూర్(కె)చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం..

రామాయంపేట మేజర్ న్యూస్

నిజాంపేటమండల పరిధిలోని వెంకటాపూర్(కె) గ్రామ పంచాయతీ లో మంగళవారం గ్రామసభ నిర్వహించి చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది .దీనిలో భాగంగా విజన్ ఎన్జీవో కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ సంజీవ్,గ్రామ ప్రత్యేక అధికారి రమ్య శ్రీ, గ్రామ పంచాయతీ సెక్రెటరీ ప్రేమ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వప్న,అంగన్వాడీ టీచర్లు అరుణ, యశోద, ఏఎన్ఎంఅర్చన,ఆశా వర్కర్ కవిత,ఫీల్డ్ అసిస్టెంట్ కైలాష్, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ..

రామాయంపేట మేజర్ న్యూస్



నిజాంపేట మండల కేంద్రంతోపాటు నగరం గ్రామంలో మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రూప్ మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న చీరలను మహిళా గ్రూపులో లేని మహిళలందరికీ అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి హరీఫ్ హుస్సేన్,మహిళ సంఘం సభ్యులు నందిని,భాగ్యలక్ష్మి, వర్ష, లాస్య,శ్రీమతి,రజిత,కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్,దేవేందర్, రవి, సురేష్,మెహన్,గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## 9 -10 చదివే బీసి విద్యార్థులు స్కాలర్షిప్ కోసం దరఖాస్తు చేసుకోండి

రేగోడు మేజర్ న్యూస్:

9- 10 తరగతుల్లో చదివే విద్యార్థులు స్కాలర్షిప్ కోసం ఆన్లైన్లో అప్లై చేసుకోండి అని జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ జగదీష్ నేటి దినపత్రిక సూర్య( మేజర్ న్యూస్) తో తెలిపారు.ఆయన మాట్లాడుతూ ఆన్లైన్లో అప్లై చేసుకోవడానికి కావాల్సిన ధ్రువపత్రాలు కులం, ఆదాయం,నివాసం,బోనఫైడ్, గత తరగతిలో చదివిన మార్కుల పర్సంటేజ్ తో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని,హాస్టల్లో చదివేవిద్యార్థులకు వర్తించదని స్కాలర్షిప్ కోసం వచ్చేనెల డిసెంబర్15వ తేదీ అని జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ పేర్కొన్నారు

# తూప్రాన్ డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చెయ్యాలి.

**తూప్రాన్ : మేజర్ న్యూస్**




తూప్రాన్ డివిజన్ కేంద్రంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది అనంతరం ఆర్డిఓ వినతిపత్రం ఇవ్వడం ఈ సందర్భంగా తూప్రాన్ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని అలాగే ఇంటర్ విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలని ర్యాలీ నిర్వహించడం జరిగింది ఇప్పటికే ఈ డివిజన్ కేంద్రంలో విద్యార్థులు ఇంటర్ చదివిన తర్వాత డిగ్రీ చదవాలంటే దూరప్రాంతాలకు ఇతర జిల్లాలకు వెళ్లాల్సిన పరిస్థితి కనిపిస్తుంది ఇటు గజ్వేల్ అటు నర్సాపూర్ లేదా సంగారెడ్డి వెళ్లాల్సిన పరిస్థితి కనిపిస్తుంది విద్యార్థులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుకుంటూ చదువుకోవాల్సిన పరిస్థితి కనిపిస్తా ఉంది ఇప్పటికే మెదక్ జిల్లాలో వనరున్నటువంటి పెద్ద కేంద్రంగా తూప్రాన్ డివిజన్ కేంద్రం చాలా పెద్దది అలాగే మున్సిపాలిటీ కేంద్రం ఇప్పటికే ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం సిగ్గుచేటు ప్రభుత్వము తక్షణమే మంజూరు చేసే విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి అలాగే ఇంటర్ చదివేటువంటి విద్యార్థులకు పోస్టుమెంటరీ హాస్టల్స్ ఏర్పాటు చేయాలి దాదాపు చుట్టుపక్కల నుండి 20 నుంచి 25 కిలోమీటర్ల దూరం నుంచి వచ్చి చదువుకున్నటువంటి పరిస్థితి వాళ్లకు పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ఏర్పాటు చేసే విద్యార్థులు హాస్టల్ లోనే ఉంటూ చదువుకోవడానికి అన్ని వస్తువులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం కోరుతున్నది అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేస్తానని చెప్పి విడుదల చేయనటువంటి పరిస్థితి ఉంది గతంలో 300 కోట్లు టోకెన్ రూపంలో వచ్చి ఇంకా 600 కోట్ల రూపాయలు విడుదల చేస్తానని చెప్పి ఇప్పటివరకు 150 కోట్లు మాత్రమే విడుదల చేసినటువంటి పరిస్థితి ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కూడా విద్యార్థుల పట్ల మొండి వైఖరి వహిస్తావున్నది అలాగే వాళ్ళ అధికారంలోకి వచ్చే ముందే తమ మేనిఫెస్టోలో ప్రతి మూడు నెలలకు ఒకసారి విద్యార్థులకు వచ్చేటువంటి స్కాలర్షిప్ ఈజ్ నెంబర్ విడుదల చేస్తానని చెప్పేసి దాదా మూడు దఫాలుగా విడుదల చేశారు అని చెప్పి హామీ ఇచ్చినటువంటి పరిస్థితి కానీ ఎక్కడ కూడా విద్యార్థుల సమస్యలు విద్యార్థులు కూడా వినకుండా మొండివైఖరి వహిస్తావున్నది స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ విడుదల చేయాలని అడిగినప్పటికీ విజిలెన్స్ దాడులు చేయడం చాలా మొండివైఖరి వహిస్తుంది. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం. తక్షణమే తూప్రాన్ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అలాగే ఇంటర్ విద్యార్థులకు పోస్టుమట్రిక్ హాస్టల్ విద్యార్థులకు వచ్చేటువంటి స్కాలర్షిప్ ఫీజు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేనియెడల ప్రభుత్వాన్ని గద్దె దించేంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని ఉద్రుక్తం చేస్తామని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్. అలాగే ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు తూప్రాన్ డివిజన్ సహాయ కార్యదర్శి కార్తీక్. తూప్రాన్ డివిజన్ కమిటీ బాధ్యులు. లక్ష్మణ్ అఖిల్ శివాజీ రమేష్ పోచయ్య.ఇతర కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు

# దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలి.

## మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి.

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**




ఈ నెల 29న నిర్వహించనున్న దీక్ష దివస్‌ను విజయవంతం చేయాలని మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎం పద్మాదేవేందర్ రెడ్డి పార్టీ శ్రేణులు, ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి, నియోజవర్గ ఇంచార్జి కంఠారెడ్డి. తిరుపతి రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆరేళ్ళ. మల్లికార్జున్ గౌడ్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ రెడ్డి ,జిల్లా ముఖ్య నేతలతో సన్నాహక సమావేశ నిర్వహించారు.దీక్ష దివస్ రోజు నిర్వహించే కార్యక్రమాల గురించి నాయకులతో కలసి చర్చించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే రోజు నవంబర్ 29 అన్నారు. తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అన్న నినాదమే ఉద్యమానికి ఊపిరైందన్నారు. కేసీఆర్ ఆమరణ దీక్షతోనే కేంద్రం మెడలు వంచిండన్నారు.ఆ దీక్షతోటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు.అందుకే ఆరోజు ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు అన్నారు. దీక్ష దివస్ కార్యక్రమానికి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు. దీక్ష దివస్ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించేందుకు జిల్లాలోని మాజీ చైర్మన్ లు , జెడ్పిటిసిలు,ఎంపీపీలు ,మున్సిపల్ కౌన్సిలర్ లు, మండలాల నాయకులు,మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు, సభ్యులు కార్యకర్తలు అందరూ తప్పనిసరిగా పెద్ద ఎత్తున హాజరుకావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,మెదక్ పిఎసిఎస్, చైర్మన్ రెడ్డి,పట్టణ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు,మెదక్, హవేలీఘనపూర్,శంకరంపేటఆర్ పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, సిహెచ్.శ్రీనివాస్ రెడ్డి పట్లోరి. రాజు,గంగుల.విష్ణువర్ధన్ రెడ్డి, పట్టణ పార్టీ కోకన్వీనర్లు లింగారెడ్డి, జుబేర్ అహ్మద్,మాజీ కౌన్సిలర్లు విశ్వం, భీమరి. కిషోర్,ఆర్కే శ్రీనివాస్,మాయ.మల్లేశం,నార్సింగ్ మాజీ వైస్ ఎంపీపీ. సుజాత శంకర్,జిల్లాలోని వివిధ మండలాల నాయకులు,మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు ఎంపీటీసీలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న దుబ్బాక శాసనసభ్యులు



(మొదటి పేజీ తరువాయి..)

సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇచ్చేదని తెలిపారు. ఎన్నికలకు ముందు మహిళా సంఘాలకు రూ. 20 లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన హామీని నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేసారు. ఎంతో నిజాయితీగా సమయానికి బ్యాంకులకు తీసుకున్న అప్పును కడుతున్న మహిళా సంఘాలకు మరింత మేలు చేయాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై ప్రభుత్వంపై ఉందని అన్నారు. ^బ్బాక నియోజకవర్గం పూర్తిగా గ్రామీణ ప్రాంతం వ్యవసాయం కుల వృత్తులపైననే ఎక్కువగా ఆధారపడిన కుటుంబాలు ఉన్నాయన్నారు. గతంలో చాలా ఇబ్బందులు పడ్డాం కానీ దేవుడి దయ వలన కేసీఅర్ పుణ్యాన మల్లన్న సాగర్ కట్టుకున్నాం. ఇప్పుడు ఎండాకాలం కూడా కాలువల ద్వారా నీళ్లు రావడంతో చెరువులు నింపుకుని పంటలు పండించుకుని ఇప్పుడిప్పుడే అందరూ బాగుపడుతున్నారని అన్నారు.మన కుటుంబాలు బలోపేతం కావాలంటే మహిళలు మరింత కష్టపడి ముందుకు సాగాలని తప్పకుండా మహిళా సంఘాలకు మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు. దుబ్బాక నియోజకవర్గంలోని మహిళా సంఘాల సభ్యులందరి కోసం త్వరలోనే నా స్వంత పైసలు ఖర్చు పెట్టి ఐనా సరే మహిళలు ఎలా ముందుకు వెళ్లాలి ఎలా రాణించాలన్నది శిక్షణ ఇప్పిస్తానని అన్నారు. కుటుంబాలను చక్కదిద్దుకోవాల్సిన బాధ్యత మహిళల మీదనే ఉంటుందని అందుకోసం మహిళలకు నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇస్తానన్న రూ.2500, తులం బంగారం ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమములో కలెక్టర్ హైమవతి మాట్లాడారు.ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కీ వెంకటయ్య అధికారులు తహసీల్దార్ సందీప్ కుమార్ వివిధ శాఖల అధికారులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రూ. 82 లక్షలు వడ్డి లేని రుణాల చెక్కులు

**మునిపల్లి మేజర్ న్యూస్ :**

స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో మహిళలకు వడ్డి లేని రుణాలు అందించి కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలలో మహిళలకు పెద్ద పీఠ వేస్తుందని ఎఎంసి చైర్మన్ సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మహిళల సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రూ. 82లక్షల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి రామాచారి, తహసిల్దార్, మండల పాలనాధికారి, ఎపిఎం, సిసిలు, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు సతీష్ కుమార్, ఉప అధ్యక్షుడు రసూల్ పటేల్ నాయకులు రాంరెడ్డి, పాండు, సంగమేశ్వర్,, మనోహర్, రహీమ్, మహేష్, వీరన్న, శంకరయ్య, గ్రామాల మహిళ సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వదువరులను అశీర్వాదించిన రాజకీయ నాయకులు

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని రాయిపల్లి (డి) గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్ల బలవంత్ కుమారుని పెళ్లి (డిన్నర్) నేషనల్ హైవే ఫంక్షన్ హాల్లో జరిన వివాహ వేడుకలకు హాజరై వదువరులను స్ధానిక ఎమ్మెల్యే మాణిక్ రావు, మాజీ రాష్ట్ర ఎస్సీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వై. నరోత్తమ్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు అశీర్వాదించారు.

# మీ డబ్బు మీ హక్కు.

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**




కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన ఆర్థిక సేవల విభాగం ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తులను అసలైన యజమానులకు అందించేందుకు చేపట్టిన మీ డబ్బు, మీ హక్కు అనే మూడు నెలల ప్రత్యేక కార్యక్రమం జరుగుతోందని లీడ్ బ్యాంక్ మేనేజర్ నర్సింగ్ రావు తెలిపారు.2025 అక్టోబర్ 4న గుజరాత్ రాష్ట్రం గాంధీనగర్లో గౌరవ కేంద్ర ఆర్థిక మంత్రి ఈ జాతీయ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 2025 అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం కొనసాగనుంది.ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా క్లెయిమ్ చేసుకోని బ్యాంకు డిపాజిట్లు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా పాలసీలు వంటి ఆర్థికపరమైన ఆస్తులను అసలైన యజమానులు తిరిగి పొందేందుకు ఒకే వేదికగా శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఇందుకోసం ఎంసీఏ, ఆర్బీఐ, సెబీ, ఐఆర్డీఏఐ, పీఎఫ్ఆర్డీఏ వంటి జాతీయ నియంత్రణ సంస్థలు, అలాగే బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, మ్యూచువల్ ఫండ్ సంస్థలు కలిసి దేశవ్యాప్తంగా ఉమ్మడి శిబిరాలు నిర్వహిస్తున్నాయి.తెలంగాణ రాష్ట్రంలో కూడా ఈ కార్యక్రమం ప్రారంభమై, దశలవారీగా అన్ని జిల్లాల్లో శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. లిసంగారెడ్డి జిల్లా ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్ ఆడిటోరియంలో నవంబర్ 28, 2025న ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఈ ప్రత్యేక శిబిరం నిర్వహించబడుతుంది. ఈ శిబిరంలో అసలైన యజమానులు తమకు సంబంధించిన క్లెయిమ్ చేసుకోని ఆస్తుల వివరాలు స్పష్టంగా తెలుసుకొని, నేరుగా సంబంధిత సంస్థల ప్రతినిధులను కలుసుకొని క్లెయిమ్ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు. అదేవిధంగా ఆన్లైన్ స్టాక్ బ్రోకర్ల ద్వారా కూడా క్లెయిమ్ ప్రక్రియను ప్రారంభించే అవకాశం ఉందని తెలిపారు.బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేయని డిపాజిట్ల వివరాలు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న లిఉద్గమ్ వెబ్సైట్ ద్వారా తెలుసుకోవచ్చని మేనేజర్ తెలిపారు.(https://udgam.rbi.org.in)ఈ శిబిరాన్ని అన్ని వర్గాల ప్రజలు వినియోగించుకొని, తమ నామమాత్రంగా మిగిలిన ఆర్థికపరమైన ఆస్తులను తిరిగి పొందాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ నర్సింగ్ రావు కోరారు.